


మకర తోరణం వితరణ

చెరుకుపల్లి: పొన్నపల్లి ఎస్టీ కాలనీలోని కోదండ రామాంజనేయస్వామికి పిట్టు కృష్ణారెడ్డి తన కుమారుడు ఏడుకొండలరెడ్డి జ్ఞాపకార్థం మకర తోరణం, వెండి కళ్లు, రాళ్ల బొట్లు అందజేశారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం గురువారం 504.90అడుగుల వద్ద ఉంది. సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 400 క్యూసెక్కులు విడుదలవుతోంది.



ఆశా వర్కర్లకు మొబైల్ ఫోన్లు

గుంటూరు మెడికల్: నూతనంగా విధుల్లో చేరిన ఆశా కార్యకర్తలకు గురువారం డీఎంహెచ్ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి డీఎంహెచ్ఓ కార్యాలయంలో మొబైల్ ఫోన్‌లు అందజేశారు.

న్యూస్‌రీల్

వైఎస్సార్ పింఛన్ కానుక 95.74 శాతం పంపిణీ



నరసరావుపేట: జిల్లాలో వైఎస్సార్ పింఛన్ కానుక గురువారం రాత్రి 8గంటలకు 95.74 శాతం పంపిణీ చేశారు. మొత్తం 2,81,240మందికి రూ.84.01కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా 2,69,252మందికి రూ.80.48 కోట్లు పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ పీడీ బాలూనాయక్ నరసరావుపేట మండలం యల్లమంద, శావల్యాపురం, వినుకొండ, బొల్లాపల్లి ప్రాంతాల్లోని పలు బ్యాంకుల్లో లబ్ధిదారుల ఖాతాలకు పింఛన్ల జమ అయిన విధానం పరిశీలించారు. పింఛన్‌దారులు బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్‌డ్రా చేసుకునేందుకు సహకరించారు.

మద్యం అక్రమాలపై దృష్టి సారించండి



నరసరావుపేట టౌన్: మద్యం ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌బ్యూరో డిప్యూటీ కమిషనర్ కె.హేమంత్‌నాగరాజు ఆదేశించారు. గురువారం ఎస్ఈబీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన అధికారులనుద్దేశించి మాట్లాడారు. అనుమానిత ప్రదేశాల్లో దాడులు నిర్వహించాలన్నారు. అనధికార మద్యం విక్రయాలు, అక్రమ మద్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పూర్తి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమ మద్యం కేసుల్లో నిందితులపై బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఇ.ఎస్.ఖాజామోహిద్దిన్, సీఐ నయనతార, సిబ్బంది పాల్గొన్నారు.

11 నుంచి మిర్చి యార్డుకు వేసవి సెలవులు

కొరిటెపాడు: గుంటూరు మార్కెట్ యార్డుకు ఈనెల 11 నుంచి జూన్ 9వ తేదీ వరకు వేసవి సెలవులు ప్రకటించినట్లు గుంటూరు మార్కెట్ యార్డు ఉన్నత శ్రేణి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డులోని మిర్చి దిగుమతి, ఎగుమతి, షాపుల కార్మిక సంఘాలు, దిగుమతి వ్యాపారుల సంఘం అభ్యర్థన మేరకు ప్రస్తుత వేసవి సీజన్‌లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వేసవి సెలవులు ఇవ్వడం జరిగిందన్నారు. సెలవు రోజుల్లో యార్డులో క్రయ, విక్రయాలు జరగవని పేర్కొన్నారు. రైతులు తమ సరుకును ఈనెల 10వ తేదీ వరకు మాత్రమే యార్డులోకి తీసుకురావాలన్నారు. జూన్ 10 నుంచి యార్డులో యధావిధిగా క్రయ, విక్రయాలు జరుగుతాయన్నారు. రైతులు సెలవు రోజుల్లో యార్డుకు మిర్చి బస్తాలు తీసుకు రావద్దని సూచించారు. జూన్ 9వ తేదీ అర్ధరాత్రి నుంచి యధావిధిగా రైతులు తమ సరుకు తీసుకు రావచ్చని తెలిపారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో రేష్మికి బంగారు పతకం



గుంటూరు వెస్ట్ (క్రీడలు): ఇటీవల బెంగళూరులో జరిగిన ఇండియన్ గ్రాండ్ ప్రిక్స్–1 జాతీయ అథ్లెటిక్ పోటీల్లో భాగంగా జావెలిన్ త్రో విభాగంలో గుంటూరు అథ్లెట్ రేష్మి బంగారు పతకం సాధించిందని అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా కార్యదర్శి జీవీఎస్ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 53.77 మీటర్లు దూరం జావెలిన్ విసిరి తనకు ఎదురులేరని నిరూపించిందన్నారు. గతంలో కూడా రేష్మి పలు జాతీయ పోటీల్లో పాల్గొందన్నారు. ప్రస్తుతం ఆమె సౌత్ సెంట్రల్ రైల్వే టికెట్ కలెక్టర్‌గా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా రేష్మికి అసోసియేషన్ చైర్మన్ జి.శేషయ్య, రేమండ్స్ అధినేత టి.అరుణ్ కుమార్, డాక్టర్ ఎం.శివకుమార్, అంకాల సుబ్బారావు అభినందించారన్నారు.

నిమ్మకాయల ధరలు



తెనాలి: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.4500, గరిష్ట ధర రూ.6800, మోడల్ ధర రూ.5400 వరకు పలికింది.

వృద్ధులను ఏడిపింఛెన్



ఈ ఫొటోలోని వృద్ధురాలి పేరు షేక్ సిలార్‌బీ. పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల. ఈమె ప్రతి నెలా వృద్ధాప్య పింఛన్ తీసుకుంటుంది. ఇంటి వద్దకే వలంటీర్ తెచ్చి నగదు ఇచ్చేవారు. ఏ ఇబ్బంది తెలిసేదికాదు. చంద్రబాబు కుట్రతో ఈనెల పింఛన్ నగదు బ్యాంక్ ఖాతాలో జమ చేశారు. మండుటెండలో ఆటోలో బ్యాంకుకు వెళ్లింది. బ్యాంకు వద్ద పడిగాపులు పడింది. దీనికితోడు ఆటో ఖర్చులు రూ.60అయ్యాయి ఈ నేపథ్యంలో ఆమె మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విలువ ఏంటో మాకు రెండు నెలలుగా తెలుస్తోంది. మరలా మా బిడ్డ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమే కావాలయ్యా. లేదంటే మా బతుకులు ఛిద్రమవుతాయి.



యడ్లపాడు స్టేట్‌బ్యాంకులో బారులు తీరిన పింఛనుదారులు

చంద్రబాబు నిర్వాకం ఫలితం

- టీడీపీ ఫిర్యాదుతో పింఛన్ నగదు బ్యాంకుల్లో జమ చేయాలన్న ఈసీ
- ఉదయం నుంచే బ్యాంకుల ముందు పడిగాపులు
- టీడీపీ పాలన మళ్లీ గుర్తుకు వస్తోందని ఆవేదన
- చంద్రబాబు మాపై నీకెందుకు కక్ష అంటూ అవ్వాతాతల ఆగ్రహం

సాక్షి, నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజామునే ఇంటి ముంగిటికే వలంటీర్ల ద్వారా పింఛన్ సొమ్ము అందుకున్న అవ్వాతాతలు చంద్రబాబు తీరుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వలంటీర్ల ద్వారా నగదు పంపిణీ చేయవద్దని ఈసీకి ఫిర్యాదు చేయడం, కోర్టు మెట్లు ఎక్కడంతో ఇంటింటికి పింఛన్ నగదు పంపిణీ ఆగిపోయింది. గత నెల వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయినా శాంతించని కూటమి పార్టీలు, వారి అనుకూలురు చేసిన పనితో ఈ నెలలో బ్యాంక్ ఖాతాలలో నగదు జమచేయమని ఎన్నికల సంఘం ఆదేశాల్చిన విషయం తెలిసిందే. దీంతో గడప దాటని పండుటాకులు మండుటెండలో కిలోమీటర్లు ప్రయాణించి బ్యాంక్ మెట్లెక్కి దుస్థితి దాపురించింది. గురువారం ఉదయం 8 గంటల నుంచే బ్యాంకుల ముందు బారులు తీరారు. దూర ప్రాంతాల నుంచి ఆటోల్లో ప్రయాణించడం, జనం ఎక్కువగా ఉన్నందున బ్యాంకుల వద్ద గంటల తరబడి వేచి ఉండటం, ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున అందుకు సరిపడ వసతులు అక్కడ లభించక పోవడంతో వృద్ధుల బాధలు మాటల్లో వర్ణించలేం. బ్యాంక్‌లో పింఛన్ లబ్ధిదారులతో కిక్కిరిసిపోవడంతో లోపల ఉండలేక బయట మండుటెండలో నిలబడలేక దిక్కుతోచని స్థితిలో అల్లాడిపోయారు. మాకు ఈ పరిస్థితి కల్పించిన వారికి మా పాపం తగలకపోదా అంటూ శాపనర్థాలు పెట్టారు.



యడ్లపాడు: మండుటెండలో ఆధార్ జిరాక్స్ కోసం వెళ్తున్న వృద్ధురాలు

మా బతుకులతో ఆడుకో మాకు చంద్రబాబు



పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్న మా లాంటి నిరుపేదలపై చంద్రబాబు నాయుడు కుట్రలు ఫలితంగా చాలా ఇబ్బంది పడుతున్నాం. బ్యాంకుకు వెళితే వందలాది మంది పెన్షన్‌దారులు నిలబడి వేచి ఉన్నారు. నా వరకు ఎప్పటికీ వస్తుందో తెలియక తిరిగి ఇంటి ముఖం పట్టాను. తెల్లవారుజామునే మా గడపకు వచ్చి పెన్షన్లు తీసుకున్న మాకు ఇలాంటి దుస్థితి వస్తుందని కలలో కూడా అనుకోలేదు. దీనంతటికీ కారణమైన చంద్రబాబుకు మా ఉసురు తగలకపోదు. పేదలపై పెత్తందార్ల పోకడలకు ఇలాంటి ఘటనలే నిదర్శనం.

– అడుసుమల్లి పిచ్చయ్య, దుర్గి

మినిమమ్ బ్యాలెన్స్ లేదని...

ఐదేళ్లుగా ఇంటివద్దకే నగదు ఇస్తుండటంతో చాలా మంది వృద్ధుల బ్యాంక్ ఖాతాలు వినియోగించలేదు. చాలా మంది ఖాతాలు లాక్ అయ్యాయని బ్యాంక్ అధికారులు చెబుతున్నారు. నానా అవస్థలు పడి బ్యాంక్‌కు చేరిన వారికి మీ ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయని, ఆధార్ కార్డు, పాన్‌కార్డులు తీసుకురమ్మని చెబుతుండటంతో వృద్ధులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మరోవైపు కొందరి బ్యాంక్ ఖాతాలలో మినిమమ్ బ్యాలెన్స్ లేదని, రూ.500 కట్ అయ్యిందని, మిగిలిన రూ.2,500 విత్‌డ్రా చేసుకోవచ్చని బ్యాంక్ సిబ్బంది చెబుతున్నారు. ఐదేళ్లుగా రూ.3 వేల నగదు అందేదని, వీటితోనే తినడానికి, మందులకు, కరెంట్ బిల్లులు వంటివి కట్టుకునేవారమని, ఇప్పుడు రూ.500 తగ్గితే ఈనెల ఎలా గడిచేది అని వాపోతున్నారు. కొందరికి బయోమెట్రిక్‌కు వేలిముద్రలు పడక మరో ఇబ్బంది. తెల్లవారకముందే తలుపుతట్టి పింఛన్ ఇచ్చే వలంటీర్లపై టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కక్షకట్టారని, తమకు పింఛన్ పంపిణీ చేయకుండా అడ్డుకున్నారంటూ మండిపడుతున్నారు. వలంటీర్ల సేవలను అవమానించడం సిగ్గుచేటని చెబుతున్నారు.



ముప్పాళ్లలోని సెంట్రల్ బ్యాంక్ వద్ద మెట్లపై పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు

నేడు క్రోసూరుకు సీఎం వైఎస్ జగన్



క్రోసూరు మెయిన్‌రోడ్డులో సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సీఎం ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

- మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగసభ
- వైఎస్సార్‌సీపీ అభిమానుల జోష్
- ఏర్పాట్లను పరిశీలించిన సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం, ఎమ్మెల్యే నంబూరు శంకరరావు
- భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టం



సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ బింధుమాదవ్

సాక్షి, నరసరావుపేట: ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గంలోని క్రోసూరు రానున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి (తహసీల్దార్ కార్యాలయం వెళ్లే రోడ్డు)లో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించే బహిరంగసభలో వైఎస్సార్ సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలనుద్దేశించి జగన్ ప్రసంగించనున్నారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర విజయవంతమైన రీతిలోనే క్రోసూరు సభను సక్సెస్ చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల ముంగిట ముఖ్యమంత్రి జిల్లాలో జరపనున్న పర్యటన వైఎస్సార్‌సీపీ అభిమానుల్లో జోష్ నింపనున్నది. మరింత ఉత్సాహంతో పనిచేసేందుకు సమాయత్తం కానున్నారు.

ఏర్పాట్లు పరిశీలించిన తలశిల రఘురాం

వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగసభ ఏర్పాట్లను గురువారం సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం పర్యవేక్షించారు. ఆయనతోపాటు స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, పార్టీ యువనాయకులు నంబూరు కళ్యాణ్ చక్రవర్తిలు క్రోసూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సీఎం హెలిప్యాడ్‌కు అనువైన స్థలంగా గుర్తించి, తీసుకోవాల్సిన చర్యలపై ఏర్పాట్లు చూస్తున్న సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. తరువాత క్రోసూరు మెయిన్‌రోడ్డు నుంచి తహసీల్దార్ కార్యాలయం వెళ్లే రోడ్డులో బహిరంగసభ జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు.

కట్టుదిట్ట భద్రత

సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసులు కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ బింధుమాదవ్ సీఎం హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన గ్రౌండ్, బహిరంగసభ జరిగే ప్రాంతాలను పరిశీలించారు. బారికేడ్ల ఏర్పాటు తదితర విషయాలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. హెలిప్యాడ్ నుంచి సభ వరకు సీఎం కాన్వాయ్ వెళ్లే మార్గంలో పటిష్ట బందోబస్తు చేయనున్నారు. మెయిన్ రోడ్డుకు ఇరువైపులా భారీ భవంతులను ఇప్పటికే పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఎస్పీ పోలీసు సిబ్బందికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీలు రాఘవేంద్ర, లక్ష్మీపతి, రామచంద్రరాజు, డీఎస్పీ, సీఐలు పాల్గొన్నారు.

సీఎం సభను జయప్రదం చేయండి

ఎమ్మెల్యే నంబూరుశంకరరావు.

క్రోసూరు: క్రోసూరులో మెయిన్‌రోడ్డు (తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లే ప్రధాన రోడ్డు) పై శుక్రవారం మధ్యాహ్నం జరిగే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కోరారు. క్రోసూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన సీఎం జగన్ పర్యటన వివరాలు వెల్లడించారు. పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో సహకరించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

వైఎస్సార్ సీపీ ప్రచార హోరు

- ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు అనిల్‌కుమార్ యాదవ్, మహేష్‌రెడ్డిలకు బ్రహ్మరథం

పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలో గురువారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారం హోరెత్తింది. పట్టణంలోని 2, 3, 4 వార్డుల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిలు ప్రచారం నిర్వహించారు. మహిళలు భారీ సంఖ్యలో హాజరై హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. మండుటెండలో మల్లెపూల వర్షం కురిపించి అభిమానం చాటుకున్నారు. ఇంటింటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా అందిన లబ్ధిపై వివరిస్తూ, గురజాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి గురించి ఓటర్లకు వివరించారు. తీన్మార్, డప్పు వాయిద్యాలతో ప్రచారం హుషారుగా సాగింది. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, వైస్ చైర్మన్‌లు కొమ్ము ముక్కంటి, షేక్ జైలాబ్దిన్, వార్డు కౌన్సిలర్లు కొక్కెర శ్రీను, రొక్కెం అనంతలక్ష్మి, పోలు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు అజిమ్మర శారద, అన్నెం పద్మావతి, కత్తెరపు వాసుదేవరెడ్డి, పులి వెంకట బాలకాశీ, నాయకులు పోలు తిర్మారెడ్డి, బేగ్ యాసిన్, సాగర్, కమల్, పోలు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి(చిన్నోడు), పట్టణ మైనార్టీ సెల్ కన్వీనర్ బచ్చే మేస్త్రీ, ఎస్సీ సెల్ కన్వీనర్ కాలే మాణిక్యరావు, బీసీ సెల్ కన్వీనర్ కందులూరి శివయ్య, యూత్ కన్వీనర్ మందా సుధీర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డికి హారతి ఇస్తున్న మహిళలు



నాలుగో వార్డులో ప్రచారంలో అనిల్‌కుమార్ యాదవ్, కాసు మహేష్‌రెడ్డి

ఎన్నికలకు పోలీసు ఏర్పాట్లు సంతృప్తికరం


ఎన్నికల కంట్రోల్‌రూమ్‌ను పరిశీలించిన అబ్జర్వర్, డీఐజీ అజిత్‌సింగ్

నరసరావుపేట: పల్నాడు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ఆధ్వర్యంలో సార్వత్రిక ఎన్నికలకు చేపడుతున్న ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని ఎన్నికల పోలీస్ అబ్జర్వర్, డీఐజీ అజిత్‌సింగ్ పేర్కొన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలక్షన్ కంట్రోల్ రూమ్ సందర్శించి ఎన్నికల కమిషన్ నిబంధనలను పటిష్ఠంగా అమలు పర్చేందుకు జిల్లా పోలీసులు తీసుకున్న చర్యలను పరిశీలించారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు వీలుగా జిల్లాలో ఏ మూలన ఏ సంఘటన జరిగినా వెంటనే ఎస్పీ దృష్టికి తీసుకువచ్చి త్వరితంగా పరిష్కరించేందుకు వీలుగా ఎలక్షన్ కంట్రోల్ రూము ఏర్పాటు చేశారని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు ఓటర్లు, ప్రజలు ఎలక్షన్ కంట్రోల్ రూమ్‌కి ఫిర్యాదు చేయవచ్చునని, ఫిర్యాదులపై పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఐజీ, జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. నరసరావుపేట మండలంలోని జేఎన్టీయూ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్‌రూములను పరిశీలించారు. అక్కడ పోలీసులు చేపట్టిన భద్రత చర్యల పట్ల డీఐజీ సంతృప్తి వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో ఈవీఎంల తరలింపు, ఎన్నికల నిర్వహణ, ఓట్ల లెక్కింపు ముగిసేంతవరకు పై అధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని డీఐజీ కోరారు.



ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను పరిశీలిస్తున్న డీఐజీ అజిత్‌సింగ్, ఎస్పీ బిందుమాధవ్

యార్డుకు 78,281 బస్తాల మిర్చి



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు గురువారం 78,281 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 75,376 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.8,500 నుంచి రూ.18,000 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి రూ.20,700 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.11,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 63,168 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు. వేసవి దృష్ట్యా రైతులు సహకరించాలని కోరారు.







ప్రచార పర్వం

మండుటెండలోనూ అభ్యర్థులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. సత్తెనపల్లి, నరసరావుపేట, చిలకలూరిపేట నియోజకవర్గాలలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులు గురువారం ప్రచారం ఉధృతం చేశారు. అభ్యర్థులకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం రాజుపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు ప్రచారం నిర్వహించారు. నరసరావుపేట పట్టణంలోని మైనార్టీలు అత్యధికంగా నివసించే ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రచారం నిర్వహించారు. చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్లలో ఎమ్మెల్యే అభ్యర్థి కావటి మనోహరనాయుడు ప్రచారం నిర్వహించారు.

క్లుప్తంగా

బీసీల ఆశాజ్యోతి జగన్



విలేకరులతో మాట్లాడుతున్న బీసీ సంఘం జేఏసీ నాయకులు

మాచర్ల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం నామినేటెడ్‌, ప్రజా ప్రతినిధుల పదవులు కేటాయించిన ఘనత భారతదేశ చరిత్రలో లేదని, ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డికే దక్కుతుందని గుంటూరు ఉమ్మడి జిల్లా బీసీ వెల్ఫేర్‌ సంఘ అధ్యక్షుడు అంగిరేకుల ఆదిశేషు, జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్‌, యాదవ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ కామనబోయిన కోటయ్య, మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరి, న్యాయవాది సంఘ నాయకులు జీవి అన్నారు. గురువారం క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌కు, వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్‌ అభ్యర్థి అనిల్‌కుమార్‌ యాదవ్‌, ప్రభుత్వ విప్‌ పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలకు మద్దతుగా వారు నియోజక వర్గంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ బీసీలను పట్టించుకోలేదన్నారు. బీసీల కోసం ఒక్క హామీ ఇవ్వకుండా చట్ట సభల్లో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించకుండా కుట్రలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ఎన్నికలొచ్చినప్పుడే బీసీల ఓట్లు ఆయనకు గుర్తుకు వస్తాయన్నారు. ఉమ్మడి మేనిఫెస్టో పేరుతో కూటమి ముందుకొచ్చి బీసీలను మరోసారి మోసగించే పరిస్థితి ఉందన్నారు. నియోజక వర్గ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు మల్లిఖార్జున్‌యాదవ్‌, బిసి సంఘ నాయకులు సాయి, వడ్డెంగుంట శివ, నరసింహారావు, తాళ్ళ కొండలు, లాల్‌ గౌడ్‌, తేరాల సర్పంచ్‌ నాగబ్రహ్మం, మహిళా అధ్యక్షురాలు ఆదిరాల నాగమణి, తాతారావు, రామకృష్ణతో పాటు బీసీ నాయకులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలి

వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌, ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్‌ యాదవ్‌, ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: చంద్రబాబు నాయుడు రెచ్చగొట్టే రాజకీయాలు మానుకోవాలని వైఎస్సార్‌సీపీ నర్సరావుపేట పార్లమెంట్‌ అభ్యర్థి అనిల్‌కుమార్‌యాదవ్‌, గురజాల ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిల అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, ప్రతి ఒక్కరికి పింఛన్‌ అందించే వలంటీర్లపై కోర్టులో కేసు వేసి పింఛన్‌ పంపిణీ కార్యక్రమాన్ని ఆపించారన్నారు. పింఛన్‌ దారులందరిని ఇబ్బందులకు గురి చేసిన చంద్రబాబు వారి ఉసురుతో రాబోయే ఎన్నికల్లో కొట్టుకుపోతారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డినే చంపేస్తే ఏమవుతుందని చంద్రబాబు మాట్లాడటం ఎంత దుర్మార్గమైన విషయమంటే, ఇలాంటి మనుషులను సమాజంలో తిరగనివ్వకూడదని, తీసుకుపోయి జైల్లో వేయాలన్నారు. ప్రత్యర్థి అయితే రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ భౌతిక దాడులకు పాల్పడేలా రెచ్చగొట్టేలా మాట్లాడటం చట్ట విరుద్ధమన్నారు. వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ సమన్వయం పాటిస్తుందని, చంద్రబాబు గుర్తెరిగి మసలుకోవాలని హెచ్చరించారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వలంటీర్లు ఇంటింటికీ తిరిగి పెన్షన్‌ పంపిణీ చేసి వృద్ధులను, వికలాంగులను ఆదుకున్నారన్నారు. మంచి చూసి ఓర్వలేక ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకొని చంద్రబాబు బంధువుల ద్వారా కోర్టులో పిటిషన్‌ వేయించి గత రెండు నెలల నుంచి అవ్వా, తాతల పింఛన్‌ పంపిణీ జరగనివ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో వలంటీర్‌ వ్యవస్థనే వద్దన్న చంద్రబాబు అదే వలంటీర్లకు పది వేలు ఇస్తానని అంటున్నారన్నారు. వలంటీర్ల ఆత్మగౌరవం దెబ్బతిని వారు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ ఛైర్మన్‌ కొత్త వెంకట సుబ్బారావు, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్‌ అధ్యక్షులు ఎండీ గఫార్‌, పట్టణ, మండల కన్వీనర్‌ చింతా వెంకట వెంకట రామారావు, చల్లా పిచ్చిరెడ్డి, పట్టణ ఎస్సీ సెల్‌ అధ్యక్షులు కాలే మాణిక్యరావు, మైనార్టీ నాయకుడు సయ్యద్‌ ఆరీఫ్‌, కత్తెరపు వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు అజ్మీర శారద, అన్నెం పద్మావతి, జడ సురేంద్రబాబు, చింతా సుబ్బారెడ్డి, వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వంచన చేయడమే చంద్రబాబు నైజం

- మరోసారి మోసపూరిత మేనిఫెస్టో ప్రకటన
- గ్రామాల్లో టీడీపీ బెదిరింపులకు ఎవరూ భయపడరు
- గురజాల ఎమ్మెల్యే కాసు, ఎంపీ అభ్యర్థి అనిల్‌ కుమార్‌ యాదవ్‌



రేగులగడ్డలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి అనిల్‌ కుమార్‌ యాదవ్‌, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

మాచవరం: పేదలకు మంచి చేయడం జగన్‌ లక్ష్యమైతే, ప్రజల్ని వంచన చేయడం చంద్రబాబు నైజమని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి , ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌ కుమార్‌ యాదవ్‌ అన్నారు. గురజాల నియోజకవర్గం మాచవరం మండలంలోని రేగులగడ్డ,చెన్నాయపాలెం, వేమవరం, మాచవరం, గంగిరెడ్డిపాలెం, గాంధీనగరం గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వేమవరం, మాచవరం గ్రామాల్లో భారీ గజమాలలు ఏర్పాటు చేసి ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలు ఉత్సాహాన్ని చూస్తుంటే మరో 11 రోజుల్లో జగన్‌ సీఎం కావడం ఖాయం, చంద్రబాబు ఇంటికి పోవడం ఖాయమన్నారు. జగన్‌ మోహన్‌రెడ్డి పాలనలో లబ్ధి పొందిన ప్రతి లబ్ధిదారుడు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రోజుకో మాట, పూటకో అబద్ధం చేప్పే చంద్రబాబు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో సామాజిక న్యాయం జరిగిందని, బీసీలకు ఉన్నత పదవులు ఇచ్చి ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం కల్పించిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో మండల కన్వీనర్‌ చౌదరి సింగరయ్య, మండల అభివృద్ధి కమిటీ ఛైర్మన్‌ దారం లక్ష్మిరెడ్డి, జిల్లా కార్యదర్శి జిలుగు వెంకట నరసింహారెడ్డి, యార్డు వైస్‌ ఛైర్మన్‌ వంకాయల రమేష్‌, మండల యూత్‌ కన్వీనర్‌ మద్దు ప్రసాద్‌, జిల్లా యూత్‌ కార్యదర్శి జక్కుల కొండ, మండల ఎస్సీ కన్వీనర్‌ సైమన్‌, వైఎస్సార్‌ సీపీ నాయకులు అలవాల వెంకటేశ్వర్లు, తిక్కా నాగేశ్వరావు, ముక్కంటి, రామకోటయ్య, రామిరెడ్డి, సుబ్బారావు, ఆదిరెడ్డి, కనకారెడ్డి, రోశయ్య, హుస్సేనయ్య, సర్పంచ్‌ రాగిడి నరేష్‌, సొసైటి ఛైర్మన్‌ అంబటి కోటయ్య, ఎంపీటీసీ గురవయ్య, అనిల్‌కుమార్‌, ఎం.ఆంజినేయులు, చిన అంజి, రాము పాల్గొన్నారు.

టీడీపీకి ఓటువేస్తే బీజేపీకి వేసినట్టే

నరసరావుపేట: మైనార్టీ సోదరులకు ఉన్న నాలుగుశాతం రిజర్వేషన్‌ తొలగించేందుకు పెద్ద కుట్ర జరుగుతుందని, బీజేపీ నాయకులు దానిపైనే మాట్లాడుతున్నారని, టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి ఓటువేసినట్లేనని, అందువలన మైనార్టీ సోదరులు అందరూ వైఎస్సార్‌సీపీకి ఓటువేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్‌ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం పట్టణంలోని 15,17వార్డుల్లో మైనార్టీలు అధికంగా నివాసం ఉండే వరవకట్ట, కొండలరావుపేటలలో ప్రచారం నిర్వహించారు. మజ్లిస్‌ పార్టీ నాయకులు మద్దతు పలికారు. ప్రచారానికి వచ్చిన ఆయనకు ముస్లిం మైనార్టీలు పూలు చల్లి ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాలతో ప్రతి ఇంటికి లబ్ధిచేకూరిందన్నారు. ప్రజలు అందరూ సంతోషంగా ఉన్నారన్నారు. మళ్లీ సీఎంగా జగన్‌ను, ఇక్కడ పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులుగా డాక్టర్‌ పి.అనీల్‌కుమార్‌యాదవ్‌తో పాటు తనను గెలిపించుకోవాలనే ఉద్దేశ్యంతో ఉన్నారన్నారు. తనకు హ్యాట్రిక్‌ విజయం ఖాయమని పేర్కొన్నారు. ల్యాండ్‌ టైట్లింగ్‌ యాక్ట్‌పై ఉద్దేశ్యపూర్వకంగా సీఎం జగన్‌పై చంద్రబాబునాయుడు, పచ్చమీడియా దుష్ప్రచారం చేస్తుందన్నారు. ఆ చట్టంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధంలేదని, అది కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొస్తుందన్నారు.

ముస్లింల అభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం

కర్నూల్‌ ఎమ్మెల్యే షేక్‌ అబ్దుల్‌ హఫీజ్‌ ఖాన్‌, కాసు మహేష్‌రెడ్డి



మాట్లాడుతున్న కర్నూల్‌ ఎమ్మెల్యే షేక్‌ అబ్దుల్‌ హఫీజ్‌ ఖాన్‌, పక్కన ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: ముస్లింల అభివృద్ధి ముఖ్యమంత్రి వై.ఎస్‌ జగన్‌ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని కర్నూలు ఎమ్మెల్యే షేక్‌ అబ్దుల్‌ హఫీజ్‌ ఖాన్‌ అన్నారు. పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో ఉస్మాన్‌ మేస్త్రీ కార్యాలయ వద్ద ముస్లిం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు ఎమ్మెల్యే షేక్‌ అబ్దుల్‌ హఫీజ్‌ ఖాన్‌, వైఎస్సార్‌సీపీ గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వంలో ముస్లింల అభివృద్ధి కోసం రూ. 21 వేల కోట్లు అందించారని, వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ ప్రభుత్వంలోనే ముస్లింలు వార్డు మెంబర్లుగా, ఎంపీటీసీలు, కౌన్సిలర్లుగా, సర్పంచ్‌లుగా, మున్సిపల్‌ ఛైర్మన్లుగా, మేయర్లుగా, ఎమ్మెల్యేగా ఎన్నుకునే స్థాయికి అవకాశం కల్పించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలోనే దక్కిందన్నారు. అన్ని రంగాల్లో ముస్లింల అభివృద్ధి కోసం పాటుపడుతుందని వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీనేనన్నారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌ కొనసాగిస్తూ ఎంతో మందికి విద్య, ఉద్యోగాల్లో ఉపయోగకరంగా ఉందన్నారు. అనంతరం జిల్లా మైనార్టీ సెల్‌ అధ్యక్షులు ఎండీ గఫార్‌ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌ ఛైర్మన్‌ షేక్‌ జైలాబ్దిన్‌, గోరా మేస్త్రీ, మైనార్టీ సెల్‌ అధ్యక్షులు షేక్‌ బచ్చేమేస్త్రీ, సయ్యద్‌ ఆరీఫ్‌, కౌన్సిలర్లు అబ్దుల్లా, సైదావలి, జాని, కరిముల్లా, నాయకులు ఎండీ బాబర్‌, అలీం, లతీఫ్‌, ముస్లీం మైనార్టీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

జగన్‌తోనే మాదిగల అభివృద్ధి సాధ్యం

విలేకర్ల సమావేశంలో మాదిగ మహాసేన అధ్యక్షులు ప్రేమ్‌కుమార్‌



ఎంపీ కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరిస్తున్న మాదిగ మహాసేన నాయకులు

నరసరావుపేట: ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతోనే రాష్ట్రంలోని మాదిగల అభివృద్ధి సాధ్యమని మాదిగ మహాసేన వ్యవస్థాపకులు కొరిటిపాటి ప్రేమ్‌కుమార్‌ మాదిగ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం పల్నాడురోడ్డులోని పార్లమెంటు అభ్యర్థి డాక్టర్‌ పి.అనిల్‌కుమార్‌యాదవ్‌తో సమావేశమయ్యారు. అనంతరం కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటు పరిధిలోని మాదిగల అందరి మద్దతు ఎంపీ అభ్యర్థితో పాటు శాసనసభ అభ్యర్థులకు ఉంటుందన్నారు. టీడీపీ నాయకుల మోసపూరిత వాగ్దానాలు నమ్మేందుకు మాదిగలు సిద్ధంగా లేరు అన్నారు. టీడీపీవారిది పెత్తందారీ మనస్తత్వమని, ఆపార్టీలో తమ కుల నాయకులకు భవిష్యత్‌ ఉండదన్నారు. మా వారి భవిష్యత్‌ బాగుండాలంటే మళ్లీ అధికారంలోకి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందన్నారు. అన్నీ కులాలు, మతాలు, వర్గాలకు సముచిత న్యాయం జరగాలంటే మళ్లీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కావాల్సి ఉందన్నారు. అందువలన మాదిగలు అందరూ వైఎస్సార్‌సీపీకే ఓటువేయాలని కోరారు. గత ఐదేళ్లకాలంలో మాదిగలకు లభించిన సంక్షేమం గురించి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మాదిగ మహాసేన గౌరవాధ్యక్షులు మల్లవరపు రవిరాజా, గుంటూరు, పల్నాడు జిల్లాల అధ్యక్షులు కూచిపూడి గోపి, రుద్రపోగు రమేష్‌, నరసరావుపేట నియోజకవర్గ అధ్యక్షులు బూదాల కల్యాణ్‌, మామిడి అన్నారావు, దావల చంటి, దర్శి కిరణ్‌, సాగర్‌ పాల్గొన్నారు.

పేదల అభివృద్ధి కోసమే జగన్‌ పథకాలు



మాచర్ల: రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల కోసం చేస్తున్న పథకాలు ఆకర్షకు గురై ప్రతి ప్రాంతంలో వందలాది మంది వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 8వ వార్డుకు చెందిన 40 కుటుంబాలు టీడిపి నుంచి వైఎస్సార్‌సీపీలో పీవీఆర్‌ ఆధ్వర్యంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మేలు చేసే ప్రభుత్వం సీఎం జగన్‌ ప్రభుత్వమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీలోకి భారీగా చేరికలు



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని వైఎస్సార్‌ సీపీ కార్యాలయం నందు శావల్యాపురం మండలం వేల్పూరు నుంచి 5 కుటుంబాలు, శావల్యాపురం పంచాయతీ నుంచి 25 కుటుంబాలు, ఈపూరు మండలం కొచ్చర్ల నుంచి 5 కుటుంబాలు, బొల్లాపల్లి మండలం పలుకూరు పంచాయతీ రామాపురం నుంచి 5 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌ సీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా చేస్తున్న అభివృద్ధిని చూసి, నియోజకవర్గంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని అందిస్తున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



శావల్యాపురం గ్రామస్తులతో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు

బొల్లాపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రచార యాత్రలో భాగంగా మండలంలో పలు గ్రామాల నుంచి పలు కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు. మేళ్లవాగు నుంచి 5 కుటుంబాలు, గండిగనుమల నుంచి 30 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వారికి పార్టీ కండువా కప్పి సాదరంగ ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి గుర్తింపు ఉంటుందని, పార్టీ కుటుంబ సభ్యులుగా భావిస్తామన్నారు. పార్టీలో కష్ట పడి పనిచేసే ప్రతి కార్యకర్త, నాయకుడికి గుర్తింపు ఉంటుందని తగిన ప్రాధాన్యత కల్పిస్తామని అన్నారు. ప్రతి ఒక్కరు వైఎస్సార్‌ సీపీ గెలుపుకు పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొల్లా

టీడీపీ నుండి 200 కుటుంబాలు చేరిక

బెల్లంకొండ: ఎన్నికల వేళ వైఎస్సార్సీపీలో భారీ చేరికలు కొనసాగుతున్నాయి. బెల్లంకొండ మండలంలోని పలు గ్రామాల నుంచి గురువారం దాదాపుగా 200 కుటుంబాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలుతో పాటుగా రెండు రోజుల కిత్రం టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవిణ్‌ సమక్షంలో టీడీపీలో చేరిన వారు మళ్లీ తిరిగి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలోని కళ్యాణమండపంలో జరిగిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారికి స్వయంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నందిరాజుపాలెం, పాపాయపాలెం, ఎమ్మాజీగూడెం, వన్నాయపాలెం, చంద్రాజుపాలెం, గంగిరెడ్డి పాలెం, వెంకటాయపాలెం గ్రామాలకు చెందిన వారు వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ సీఎం జగన్‌ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అందిస్తున్న సంక్షేమం చూసి ఎంతోమంది తమ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి, జడ్పీటీసీ గాదె వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఓర్సు సాంబశివరావు, వైస్‌ ఎంపీపీలు అహ్మద్‌ పాషా, బూదాటి మరియదాసు, సొసైటీ ప్రెసిడెంట్‌ భద్రయ్య, మాజీ ఎంపీపీ బద్దూరి చంద్రారెడ్డి, అన్నపరెడ్డి నర్శిరెడ్డి, మర్రి ప్రసాదరెడ్డి, చింతారెడ్డి సాయిరెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి పట్టం కట్టండి

గురజాల : రాష్ట్ర సంక్షేమ సారధికి ప్రతి ఒక్కరూ పట్టం కట్టాలని వైఎస్సార్‌ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్‌రెడ్డి , సీనియర్‌ నాయకుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు కోరారు. నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కాసు మహేష్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి పి అనిల్‌ కుమార్‌ యాదవ్‌కు మద్దతుగా గురువారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ ప్రచారంలో కౌన్సిలర్‌ పోలు వీరారెడ్డి, నగర పంచాయతి వైస్‌చైర్మన్‌ షేక్‌ బడేజానీ, పట్టణ కన్వీనర్‌ కె అన్నారావు, మార్కెట్‌యార్డు చైర్మన్‌ కలకండ ఆంద్రెయ్య, మాజీ ఎంపీపీ వి అమరారెడ్డి, మాజీ జడ్పీటీసీ బి ఇష్టకామిరెడ్డి, మన్నెం ప్రసాదరావు, షేక్‌ నాగులు మీరా, కె అనిల్‌కుమార్‌,బి రవికుమార్‌, కర్రా చినకోటేశ్వరరావు, షేక్‌ నాగులు మేస్త్రీ, కె గిరి, మంచి అంజి తదితరులున్నారు.